సాక్షి మహబూబాబాద్

శుక్రవారం | 16 | ఆగస్టు | 2024

నృత్యం చేస్తున్న విద్యార్థినులు









సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు





ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, పక్కన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఎంపీ బలరాం నాయక్, అడిషనల్ కలెక్టర్ డేవిడ్, (ఇన్‌సెట్‌లో) ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుతాం

- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్
- ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

సాక్షి, మహబూబాబాద్:

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందజేశారు. స్వాతంత్య్ర సమరయోధులను సన్మానించారు. ఈ సందర్భంగా రాంచంద్రునాయక్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రభుత్వ విద్య మరింత చేరువలోకి..

విద్య ప్రాధాన్యతను గుర్తించి, ప్రభుత్వ విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. పదో తరగతిలో గత విద్యా సంవత్సరంలో 94.43శాతం ఉత్తీర్ణత సాధించామని, ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్నం పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు రూ. 12.42కోట్లు కేటాయించామని అన్నారు.

రైతులకు అండగా..

రైతు బాగుంటేనే.. దేశం బాగుంటుందనే ఆలోచనతో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించిదని అన్నారు. మూడు విడతల ద్వారా రూ. 2లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపు, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల ద్వారా రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నామని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పశు సంవర్థక, మత్స్యశాఖ ద్వారా ఉచితం చేప, రొయ్య పిల్లల పంపిణీ మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ వివరించారు.

సంక్షేమ పథకాల అమలు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ, ధాన్యం సేకరణ చేసి రైతులకు మద్దతు ధర, మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500లకు గ్యాస్ పంపిణీ, చేయూత పెన్షన్లు, బ్యాంక్ లింకేజీ రుణాలు అందిస్తున్నామని అన్నా రు. మాతా శిశు సంరక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందచేయడం, ప్రీ స్కూల్ విద్య, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం ట్రై సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ ఫోన్ల పంపిణీ, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజ సంక్షేమ శాఖ ద్వారా 19 ఆశ్రమ పాఠశాలలు, 15 వసతి గృహాల్లో మెరుగైన వసతి, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి ద్వారా విదేశాలలో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల్లో చదివే విద్యార్థుల కోసం ప్రత్యే నిధులు కేటాయించి వసతులు కల్పించామని అన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమం, మైనార్టీ సంక్షేమం రహదారుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామని చెప్పారు. పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా అంతర్గత రోడ్లు నిర్మాణం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు సహాయం అందిస్తున్నామని అన్నారు. జిల్లాలోని 97,457 కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 91,247 వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మరోవైపు గుడుంబా, గంజాయి నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్న కలెక్టర్, ఎస్పీ, ఇతర అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం మరువలేమని, మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తుస్తుందని ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ అన్నారు. జిల్లాలో 21పీహెచ్‌సీలు, 173 సబ్‌సెంటర్లతోపాటు, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రి, నాలుగు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలోని నిరుపేదలకు 3,3351 ఆపరేషన్లు చేసేందుకు రూ. 7.88కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచామన్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేయడం, ఎన్‌సీడీ కార్యక్రమం ద్వారా బీపీ, షుగర్ రోగులకు ఉచిత మందులు అందిస్తున్నామని అన్నారు. కుష్ఠ వ్యాధి నియంత్రణ కార్యక్రమాలతోపాటు కీటక జనిత వ్యాధుల నివారణ కోసం జిల్లాలో 435 హెల్త్ క్యాంపులు పెట్టామని వివరించారు. అదేవిధంగా ఆర్‌బీఎస్‌కే ద్వారా పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేశామన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్యం, డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా డయాలసిస్, నవజాత శిశువులకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని అన్నారు.

- ఉత్తములకు 'ప్రశంస' 8లో▸



స్వాతంత్య్ర సమరయోధులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా కస్తూర్బాగాంధీ విద్యాలయం, చెర్లపాలెం జెడ్పీఎస్ఎస్, కేజీబీవీ గూడూరు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పలు జాతీయ గీతాలకు నృత్యాలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. డీఈఓ రామారావు, జీసీడీఓ విజయకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు.



పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌లో ఏకే-47ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్

శకటాల ప్రదర్శన..

జిల్లా విద్యాశాఖ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. అలాగే సమగ్ర బాలల పరిరక్షణ పథకం, స్వయం సహాయక సంఘాలు, డీఆర్‌డీఓ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు.



నృత్యం చేస్తున్న బాలికలు

స్టాళ్ల సందర్శన..

పలు పథకాలకు సంబంధించిన స్టాళ్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

ధర లేక.. దిగాలు



కేసముద్రం: ఆరుగాలం శ్రమించి పండించిన బెండకాయలకు మార్కెట్‌లో ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధర అమాంతం పడిపోవడంతో ఓ రైతు బెండకాయలను చేను వద్దే కుప్పపోశాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మహముద్‌పట్నం గ్రామానికి చెందిన ఎశబోయిన ఎల్లయ్య అనే రైతు ఎకరం భూమిలో బెండకాయ, ఎకరంలో వంకాయ పంట సాగు చేశాడు. కాగా మొన్నటి వరకు మార్కెట్‌లో 20 కేజీల బెండకాయల బస్తాకు రూ.100 పలికింది. తర్వాత ధర తగ్గుతూ వచ్చింది. ఈ మేరకు గురువారం వరంగల్ మార్కెట్‌లో బెండకాయలను అమ్మేందుకు ఆ రైతు అక్కడి వ్యాపారిని ఫోన్‌లో సంప్రదించాడు. దీంతో 20 కిలోల బస్తాకు రూ.50 చొప్పున, మొత్తం 30(6 క్వింటాళ్లు) బస్తాలకు రూ.1,500 ఇస్తామని వ్యాపారి చెప్పాడు. కాగా వరంగల్‌కు రవాణా చార్జీ రూ.1,500 అవుతుంది. కాయలను తెంపిన ఏడుగురు కూలీలకు రూ.2,100కావడంతో పాటు ఒక్క ఖాళీ బస్తాకు రూ.10చొప్పున రూ.300 పడుతుంది. కాగా, లాభం దేవుడెరుగు.. రైతుపైనే అదనంగా రూ.2,400 భారం పడుతుంది. దీంతో చేసేదేమీ లేక చేను వద్దనే బెండకాలను వదిలేసినట్లు రైతు ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

మూడో విడతలో రూ.188 కోట్ల రైతు రుణమాఫీ

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మొదటి, రెండో విడతలో రైతు రుణమాఫీ చేయగా.. మూడో విడత రుణమాఫీ సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు గురువారం చర్యలు చేపట్టింది. ఒకటో విడతలో రూ.లక్షలోపు రుణాలు ఉన్న 27,652 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.156.02కోట్లు జమ చేసింది. రెండో విడతలో రూ.1.50లక్షల లోపు రుణాలు ఉన్న 18,043మంది రైతుల ఖాతాల్లో రూ.201.93 కోట్లు జమ చేసింది. ఇక మూడో విడతలో రూ.2లక్షలలోపు రుణాలు ఉన్న 14,253 ఖాతాలు, 11,322 కుటుంబాలకు రూ.188 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. రుణమాఫీ సొమ్ము ఖాతాల్లో జమకానుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఢిల్లీ స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని



గూడూరు: మండలంలోని పానుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన భూక్య సావిత్రికి ఢిల్లీలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. గత నెలలో గుజరాత్‌లోని ఎర్నాకులంలో జరిగిన ప్రేరణ ఉత్సవాల్లో పాల్గొన్న భూక్య సావిత్రి.. 2047 వరకు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఆమె స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొంది. కాగా పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు దాత కోరె వెంకన్న భూక్య సావిత్రికి అభినందనలు తెలిపారు.

కూలీల దేశభక్తి..



బయ్యారం: వరినాటు వేస్తున్న కూలీలు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. బయ్యారం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు నాటు వేసే ప్రాంతంలో జాతీయ జెండాను ఎగురవేసి అభివాదం చేశారు.

రామప్పలో భక్తుల సందడి



వెంకటాపురం(ఎం): మండలంలోని చారిత్రక రామప్ప దేవాలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. స్వాతంత్య్ర దినోత్సవం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి రామలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. రుద్రేశ్వరుడికి అభిషేకం, అర్చన పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి హరీశ్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

మహనీయుల ఆశయాలు కొనసాగించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖరప్రసాద్

మహబూబాబాద్ రూరల్: దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మొదటగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మహనీయుల చిత్రపటాలకు సీనియర్ సివిల్, జూనియర్ సివిల్ జడ్జిలు సురేష్, తిరుపతితో కలిసి పుష్పాంజలి సమర్పించి, జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జిల్లా కోర్టు పీపీ వెంకటేశ్వర్లు, పోక్సో కోర్టు పీపీ పద్మాకర్ రెడ్డి, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, అమరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్, జడ్జిలు, న్యాయవాదులు

ఉత్తమ సేవా పతకాల అందజేత

మహబూబాబాద్ రూరల్:పోలీస్‌శాఖలో ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన అధికారులు,సిబ్బందికి గురువారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పతకాలు అందజేశారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఏఆర్ ఎస్సై జి.వీరారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ఆర్.సదయ్య,సేవా పతకానికి ఎంపికైన జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ పి.బాలాజీవరప్రసాద్, మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎ.వెంకన్నకు పతకాలు అందజేశారు.





ఉత్తమ సేవా పతకం స్వీకరిస్తున్న ఏఆర్ ఎస్సై జి.వీరారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆర్.సదయ్య

దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న ఎస్పీ

మహబూబాబాద్ రూరల్: దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పోలీసుల పాత్ర చాలా కీలకమని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గురువారం జాతీయ జెండా ఎగురవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సిబ్బంది, జిల్లా ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు జేఎల్‌ఎం పదోన్నతుల ఉత్తర్వులు

హన్మకొండ: టీజీ ఎన్పీడీసీఎల్‌లో విద్యుత్ ఉద్యోగుల ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతోంది. విద్యుత్ జూనియర్ లైన్‌మెన్ పదోన్నతుల ఉత్తర్వుల జారీ ఈనెల 17కు వాయిదా పడింది. టీజీ ఎన్పీడీసీఎల్‌లో జూనియర్ లైన్‌మెన్లకు అసిస్టెంట్ లైన్‌మెన్లకు పదోన్నతులు కల్పించాలని యాజమాన్యం సంకల్పించింది. ఈమేరకు ఈనెల 14న ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఎన్పీడీసీఎల్‌లోని ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 15న మధ్యాహ్నం 2 గంటల వరకు పదోన్నతులు కల్పించి అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు జాయిన్ కావాలని ఆదేశించారు. ఈప్రక్రియను మరో రోజుకు వాయిదా వేశారు. అర్హులైన జూనియర్ లైన్‌మెన్‌లందరికీ సరిపడా అసిస్టెంట్ లైన్‌మెన్ పోస్టులుండడంతో సత్ప్రవర్తన కలిగిన ప్రతీ జేఎల్‌ఎం పదోన్నతి పొందనున్నారు. దీంతో సీనియార్టీ, రిజర్వేషన్ వంటి అంశాల జోలికి వెళ్లకుండానే అందరికీ పదోన్నతులు లభిస్తున్నాయి. శుక్రవారం జూనియర్ లైన్‌మెన్లకు పదోన్నతుల ఉత్తర్వులు జారీ చేసి అదే రోజు జాయిన్ కావాలని గురువారం సీఎండీ నుంచి డివిజనల్ ఇంజనీర్లకు ఆదేశాలు అందాయి. ప్రస్తుతం పని చేస్తున్న చోటే పదోన్నతి కల్పించనునుండడంతో జాయినింగ్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అధికారులు తెలిపారు.



డబ్బులే ఇవ్వండి..



గొల్లచర్ల సొసైటీ డబ్బుతో కొనుగోలు చేసిన చేపపిల్లలను చెరువులో కలుపుతున్న మత్స్యకారులు

- చేపపిల్లల పంపిణీపై ఆసక్తి చూపని మత్స్యకారులు
- ప్రభుత్వం నాసిరకం పిల్లలను పంపిణీ చేస్తుందని ఆరోపణ
- సొసైటీల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్

డోర్నకల్: ప్రభుత్వం చేపడుతున్న చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్యకారులు వ్యతిరేకిస్తున్నారు. చేప పిల్లలకు బదులు సొసైటీల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా పంపిణీ చేస్తున్న చేపపిల్లల లెక్కల్లో తేడాలు వస్తున్నాయని, ఆలస్యంగా పంపిణీ చేయడంతో పెరగడం లేదని మత్స్యకారులు వాపోతున్నా రు.

202 సంఘాలు..

జిల్లాలో 1264 చెరువులు, కుంటలు ఉండగా 202 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 15,200 సభ్యులు ఉన్నారు. ప్రతీ సంవత్సరం ఆగస్టులో చెరువుల్లో చేపపిల్లలను వదులుతారు. నాలుగు నెలల తర్వాత చేపల పట్టి విక్రయిస్తుంటారు. అయితే కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా సొసైటీలకు చేపపిల్లలను పంపిణీ చేసి చెరువుల్లో పోయిస్తుంది. కాగా ఆ చేపపిల్లలు నాసిరకంగా ఉంటున్నాయని, బరువు పెరగకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని మత్స్యకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.సొసైటీలకు నగదు జమ చేయాలని కోరుతున్నారు.

సొసైటీల సొమ్ముతో కొనుగోలు...

జిల్లాలోని ఎక్కువ శాతం సొసైటీల సొమ్ముతో చేపపిల్లలను కొనుగోలు చేసి చెరువుల్లో కలుపుతున్నాయి. సొసైటీ ప్రతినిధులు సొంత డబ్బులతో రాజమండ్రి, విజయవాడ తదితర ప్రాంతాల్లో చేపపిల్లలను కొనుగోలు చేసి చెరువుల్లో పోసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాలోని అనేక సొసైటీల ద్వారా చేపపిల్ల లను కొనుగోలు చేసి చెరువుల్లో పోశారు.

సొంతంగా కొనుగోలు..



ప్రతీ సంవత్సరం సొంతంగా చేపపిల్లలను కొనుగోలు చేసుకుని చెరువుల్లో పోస్తున్నాం. మత్స్యశాఖ పంపిణీ చేసే చేపపిల్లలను నమ్ముకుంటే మాకు నష్టాలే మిగులుతాయి. చేపపిల్లల పంపిణీతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం వస్తోంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

– కూనారపు శంకర్, డోర్నకల్ మత్స్యపారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు

డబ్బులు అందిస్తేనే ప్రయోజనం



చేపపిల్లల పంపిణీకి ప్రత్యామ్నాయంగా సొసైటీలకు డబ్బు పంపిణీ చేస్తే మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుతుంది. చేపపిల్లల కొనుగోలు టెండర్లలో అవకతవకలు జరిగి ప్రభుత్వ ధనం దుర్వినియోగమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

– మారబోయిన రాంభద్రం, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు

కరెంట్‌ ఎప్పుడొస్తుంది సార్‌ అని అడిగితే..

- విద్యుత్‌ ఏఈ, సబ్‌ ఇంజనీర్‌ బూతుల పర్వం
- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌

కాశిబుగ్గ: కాశిబుగ్గలో కరెంట్‌ ఎందుకు పోయింది.. ఎప్పుడోస్తది సార్‌ అని విద్యుత్‌ శాఖలో పని చేస్తున్న ఓ క్యాజీవల్‌ కార్మికుడు ఫోన్‌లో అడగగా 'నీకు నేను సమాధానం చెప్పాలా' అంటూ ఓ సబ్‌ స్టేషన్‌ ఏఈ బూతులతో ఫైరయ్యాడు. గురువారం కాశిబుగ్గలో జరిగిన ఈ ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌ అయ్యింది. కొత్తపేటకు చెందిన కరుణాకర్‌రెడ్డి ఆరెపల్లి సబ్‌స్టేషన్‌లో క్యాజువల్‌ కార్మికుడిగా పని చేస్తున్నాడు. దుస్తులు కొనుగోలు నిమిత్తం కాశిబుగ్గకు రాగా కరెంట్‌ పోయిందని ఆ షాపు నిర్వాహకులు చెప్పారు. దీంతో కరుణాకర్‌రెడ్డి నేను అడిగి తెలుసుకుంటానని ఫోన్‌లో మిల్స్‌ కాలనీ సబ్‌స్టేషన్‌ ఏఈకి కాల్‌ చేశాడు. దీంతో ఏఈ 'నువ్వు నాకు కాల్‌ చేస్తావా? కాంట్రాక్ట్‌ లేబర్‌వి.. నీకు నేను సమాధానం చెప్పాలా' అంటూ బూతులు తిట్టాడు. దీంతో కరుణాకర్‌రెడ్డి కూడా ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయం ఏఈ.. గొర్రెకుంటలోని సబ్‌ ఇంజనీర్‌కు చెప్పడంతో ఆయన, ఏఈ.. మళ్లీ కరుణాకర్‌రెడ్డికి ఫోన్‌ చేసి ఓ అధికారితో అలా మాట్లాడుతావా అంటూ ఫోన్‌లో బూతులు తిడుతూ బెదిరింపులకు దిగారు. దీనికి కరుణాకర్‌రెడ్డి నేను కరెంట్‌ విషయం గురించి అడిగితే అధికారి బూతులు తిడతారా? సామాన్యులకు సమాధా నం చెప్పరా అంటూ వాగ్వాదం చేశారు. దీనికి ఏఈ, సబ్‌ ఇంజనీర్‌ నువ్వు ఎక్కడ ఉన్నావో చెప్పు నీ అంతు చూస్తామని బెదిరింపులకు దిగిన మాటలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌ అయ్యాయి. ఈఘటన బయటకు రావడంతో నగరవాసులు కూడా తాము కరెంట్‌ వాళ్లకు ఫోన్‌ చేస్తే సరిగా సమాధానం చెప్పడం లేదని పేర్కొంటున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.



ప్రశంస పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్‌ లెనిన్‌ వత్సల్‌ టొప్పో

ఉత్తములకు 'ప్రశంస'

జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్‌ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రభుత్వ విప్‌, దోర్నకల్‌ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌, కలెక్టర్‌ అద్వైత్‌కుమార్‌సింగ్‌, ఎస్పీ సుధీర్‌ రాంనాథ్‌ కేకన్‌ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.

- సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్‌, మహబూబాబాద్‌



డేవిడ్‌, అడిషనల్‌ కలెక్టర్‌, రెవెన్యూ | నాగేశ్వరరావు, తొర్రూరు ఆర్డీఓ | అలివేలు, మానుకోట ఆర్డీఓ | నర్మద, జెడ్పీ డిప్యూటీ సీఈఓ



వరలక్ష్మి, డీడబ్ల్యూఓ | నరసింహస్వామి, బీసీ డెవలప్‌మెంట్‌ ఆఫీసర్‌ | సుబ్బారావు, చీఫ్‌ ప్లానింగ్‌ ఆఫీసర్‌ | మరియన్న, జిల్లా హార్టికల్చర్‌ ఆఫీసర్‌ | వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్‌ కోపరేటివ్‌ ఆఫీసర్‌ | పవన్‌ కుమార్‌, ఏఓ, కలెక్టరేట్‌ | భగవాన్‌ రెడ్డి, మానుకోట తహసీల్దార్‌ | నాగరాజు, నర్సింహులపేట తహసీల్దార్‌



సైదులు, మరిపెడ తహసీల్దార్‌ | శ్రీనివాసరావు, దంతాలపల్లి తహసీల్దార్‌ | కృష్ణవేణి, దోర్నకల్‌ తహసీల్దార్‌ | మాల్యా, నాయబ్‌ తహసీల్దార్‌ | నాగరాజు, నాయబ్‌ తహసీల్దార్‌ | రాములు, స్కూల్‌ అసిస్టెంట్‌ బయోసైన్స్‌ | మహేశ్‌ కుమార్‌, ఎస్‌ఏ మ్యాథ్స్‌ | ప్రవీణ్‌ కుమార్‌, ఎస్జీటీ | రియాజ్‌ పాషా, డీఎస్‌బీ ఎస్సై | భాస్కర్‌, ట్రాఫిక్‌ పీసీ | కుశాల్‌కుమార్‌, పీఆర్వో | నరేశ్‌, ఏఆర్‌ పీసీ



మధుసూదన్‌ రెడ్డి, హెచ్‌జీ, మహబూబాబాద్‌ | అనిల్‌, ఆర్‌ఐ అడ్మిన్‌ | శేఖర్‌, ఆర్‌ఎస్సై | వీరయ్య, పంచాయతీ కార్యదర్శి | శ్రావణ్‌, కన్సల్టెంట్‌ ఎస్‌బీఎం, డీఆర్‌డీఓ | నళిని నారాయణ, డీపీఎం | ఉపేందర్‌, మున్సిపాలిటీ డీఈ | రమాదేవి, బీసీ హాస్టల్‌ వెల్ఫేర్‌ ఆఫీసర్‌ | లక్ష్మీనారాయణ, ఏడీఏ | మంజుకాన్‌, ఏఓ | ప్రతిభ, ఏఈఓ | వీరబాబు, కురవి ఎంపీడీఓ



వేణుమాధవ్‌, పెద్ద వంగర ఎంపీడీఓ | శివప్రసాద్‌, కొత్తగూడ మెడికల్‌ ఆఫీసర్‌ | ప్రత్యూష, గంగారం మెడికల్‌ ఆఫీసర్‌ | సాధ్విజ, దోర్నకల్‌ మెడికల్‌ ఆఫీసర్‌ | రమేశ్‌, సివిల్‌ సర్జన్‌, తొర్రూరు ఏరియా ఆస్పత్రి | అశోక్‌ రెడ్డి, ప్రొఫెసర్‌ ఈఎన్‌టీ | లక్ష్మి, ఆర్బీఆర్‌ కోఆర్డినేటర్‌ | వాహిని, ఎక్స్‌టెన్షన్‌ ఆఫీసర్‌, డీడబ్ల్యూఓ | సత్యనారాయణ, ఇంటెలిజెన్స్‌ ఎస్సై | నాగేశ్వరరావు, హెచ్‌సీ | ఇస్మాయిల్‌, వార్డెన్‌ మైనారిటీ డిపార్ట్‌మెంట్‌ | శాంతి ప్రియ, హార్టికల్చర్‌ ఆఫీసర్‌

మేలిమి ఆశ చూపి.. నకిలీ బంగారం అంటగట్టి

- డబ్బులు దండుకుని ఉడాయించిన వ్యక్తులకు దేహశుద్ధి
- పోలీసులకు అప్పగింత



ఉడాయించిన ఇద్దరిని (కూర్చున్న వారు) ప్రశ్నిస్తున్న బాధితుడు

బయ్యారం: మాయమాటలతో మేలిమి చూపి..ఆ తరువాత నకిలీ బంగారం కుదవపెట్టి డబ్బులు తీసుకున్న ఇద్దరు వ్యక్తులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన గురువారం బయ్యారంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కురవి మండలం రాజోలుకు చెందిన కలకోటి రాము అదే గ్రామంలో బాలా జీ సూపర్‌మార్కెట్‌ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మూడునెలల క్రితం రాజస్తాన్‌కు చెందిన గణేశ్‌, క్రాంతిలాల్‌, తదితరులు సూపర్‌మార్కెట్‌కు వెళ్లి సరుకులు కొనుగోలు చేశారు. ఈ సమయంలో తమకు బంగారం గొలుసు దొరికిందని రాముకు చెప్పి గొలుసులోని చిన్న ముక్క ఇవ్వగా అతను మహబూబాబాద్‌లో నాణ్యత పరీక్షించుకుని బంగారంగా నిర్ధారించుకున్నాడు. ఆ తరువాత కొన్ని రోజులకు గొలుసుతో రాము వద్దకు వచ్చిన రాజస్తాన్‌ వాసులు తమకు డబ్బులు అవసరం ఉన్నాయని, రూ. రెండు లక్షలు ఇస్తే సుమారు 8 తులాల బంగారం గొలుసు ఇస్తామని చెప్పారు. దీంతో రాము వారికి డబ్బులు ఇచ్చి గొలుసు తీసుకున్నాడు. అనంతరం గొలుసును ముత్తూట్‌ ఫైనాన్స్‌లో తనఖా పెట్టి డబ్బులు తీసుకుందామని రాము మహబూబాబాద్‌ వెళ్లగా అక్కడ పరీక్షించిన నిర్వాహకులు నకిలీ బంగారంగా గుర్తించారు. దీంతో రాము తనకు చిన్న బంగారం వస్తువు అందించి నకిలీ గొలుసు ఇచ్చి మోసగించిన ట్లు గుర్తించి వారి ఆచూకీ కోసం గాలిస్తున్నాడు. ఈ క్రమంలో బయ్యారం బస్టాండ్‌ సెంటర్‌లో గణేశ్‌, క్రాంతిలాల్‌ సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకుని వారిని పట్టుకున్నారు. ఈ సమయంలో కొందరు వ్యక్తులు వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

వరంగల్‌ రీజియన్‌ను అగ్రగామిగా నిలపాలి

- ఆర్టీసీ వరంగల్‌ రీజినల్‌ మేనేజర్‌ డి.విజయభాను



జాతీయ పతాకం ఆవిష్కరించి మాట్లాడుతున్న ఆర్‌ఎం డి.విజయభాను

హన్మకొండ: లాభాల్లో వరంగల్‌ రీజియన్‌ను అగ్రగామిగా నిలపాలని ఆర్టీసీ వరంగల్‌ ఆర్‌ఎం డి.విజయభాను అన్నారు. గురువారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్‌ రీజినల్‌ మేనేజర్‌ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్యోగులు కష్టపడుతున్నారన్నారు. ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొంటూ కార్పొరేషన్‌లో వరంగల్‌ రీజియన్‌ను ఆదాయంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. వరంగల్‌–2 డిపో అసిస్టెంట్‌ మేనేజర్‌ జ్యోత్స్న, అసిస్టెంట్‌ మెకానికల్‌ ఈ.అమల, వరంగల్‌–2 డ్రైవర్‌ బి.వెంకన్న, వరంగల్‌–1 డిపో డ్రైవర్‌ ఎ.రమేశ్‌, మహబూబాబాద్‌ డ్రైవర్‌ వి.శ్రీనివాస్‌, హనుమకొండ డిపో కండక్టర్‌ జి.సరళాదేవి, మెకానిక్‌ జి.దేవేందర్‌కు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎంలు కె.భానుకిరణ్‌, జి.మాధవరావు, అకౌంట్స్‌ ఆఫీసర్‌ ఎ.రవీందర్‌, పర్సనల్‌ ఆఫీసర్‌ రామ్మోహన్‌ రావు, ఈఈ భాస్కర్‌ పాల్గొన్నారు.

ప్రాణాపాయం నుంచి గట్టెక్కారు..

- కారు డోర్‌ లాక్‌..వాహనంలోనే చిన్నారులు
- అర్ధగంటకు పైగా భయానక వాతావరణం
- మెకానిక్‌ సాయంతో తెరుచుకున్న డోర్‌లు
- ఊపిరిపీల్చుకున్న తల్లిదండ్రులు



సుబేదారిలో కారులో ఉన్న ఇద్దరు పిల్లలను బయటకు తీస్తున్న స్థానికులు

హన్మకొండ అర్బన్‌: తల్లిదండ్రులు తమ ఇద్దరు చిన్నారులను కారులో వదిలి మందుల కొనుగోలు నిమిత్తం మెడికల్‌ షాపునకు వెళ్లారు. అనుహ్యంగా కారు డోర్‌ లాక్‌ అయింది. దీంతో అర్ధగంటకు పైగా భయానక వాతావరణం నెలకొంది. కొత్తూరు జెండాకు చెందిన సాఫ్ట్‌వేర్‌ ఉద్యోగి శ్రీకాంత్‌, శ్రావణి దంపతులు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను తిలకించడానికి గురువారం కారులో పుర వీధుల్లోకి వచ్చారు. జెండా వందనాలు చూసిన అనంతరం సుబేదారిలోని 'ఏ టు జెడ్‌' మెడికల్‌ షాపులో మందులు కొనడం కోసం కారులో నుంచి దిగారు. ఆ సమయంలో కారులో ఉన్న తాళంతో పిల్లలు డోర్‌ లాక్‌ చేశారు. బయటకు వచ్చిన తల్లిదండ్రులు కారు డోర్‌ తెరవడానికి యత్నించి విఫలమయ్యారు. లోపల ఉన్న పిల్లలకు ఊపిరి తీసుకోవడం కష్టమవుతుందని ఆందోళన చెంది వెంటనే మెకానిక్‌కు ఫోన్‌ చేస్తూ స్థానికుల సహకారంతో కారు డోర్‌ తెరవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ క్రమంలో అర్ధగంట తర్వాత మెకానిక్‌ వచ్చి కారు డోర్‌లు తెరవడంతో పిల్లలు బయటకు వచ్చారు. దీంతో చూపరులతో పాటు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

పోడుకు యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు

భూపాలపల్లి : అటవీ భూమిని నరికి పోడు చేసేందుకు యత్నించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు అటవీశాఖ భూపాలపల్లి రేంజ్‌ ఆఫీసర్‌ బస్వ నరేశ్‌ తెలిపారు. ఎఫ్‌ఆర్‌ఓ కథనం ప్రకారం.. రాంపూర్‌ నార్త్‌ 4వ బీట్‌లోని రక్షిత అటవీ ప్రాంతంలో ఒకరు చెట్లు నరుకుతున్నట్లు గురువారం సమాచారం అందింది. ఈ మేరకు ఘటనా స్థలికి చేరుకుని చెట్లు నరుకుతున్న సింగరవేణి నరేందర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడిని విచారించగా తాను కూలీ పని నిమిత్తం వచ్చానని, సింగరేణి భూపాలపల్లి ఏరియాలో పని చేసే టి. రఘోత్తంరెడ్డి 20 ఎకరాల భూమి చదును చేసేందుకు రూ. 40 వేలు ఇస్తానని చెప్పినట్లు తెలిపాడన్నారు. దీంతో రఘోత్తంరెడ్డిని కూడా అదుపులోకి తీసుకుని విచారించగా, తాను నాగారం చెందిన మధ్యవర్తుల ద్వారా ఆ భూమిని కొనుగోలు చేశానని వెల్లడించారన్నారు. దీంతో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్‌ఆర్‌ఓ వెల్లడించారు. అటవీ భూమిని ఎవరూ కొనుగోలు చేసి మోసపోవద్దని, అడవిలో చెట్లు నరికినా, పోడుకు ప్రయత్నించినా చర్యలు తప్పవని ఎఫ్‌ఆర్‌ఓ నరేశ్‌ హెచ్చరించారు.

ఇంటి భోజనానికి..
భారత సర్కారు గుర్తింపు

నర్సంపేటలోని ఉప్పలయ్య హోటల్‌కు జాతీయ ప్రశంస



నర్సంపేట పట్టణంలోని ఉప్పలయ్య హోటల్‌




ఉప్పలయ్య హోటల్‌కు వచ్చిన సర్టిఫికెట్‌

నర్సంపేట: ఫైవ్‌ స్టార్‌ హోటళ్లు ఎన్ని ఉన్నా.. రుచికరమైన ఇంటి భోజనం ఎక్కడ దొరికితే అక్కడికి భోజన ప్రియులు పరుగెత్తుతారు. అటువంటి ఇంటి భోజనం లభిస్తున్న ఓ చిన్న హోటల్‌కు భారత సర్కారు గుర్తింపు లభించింది. ఇప్పుడు ఆ హోటల్‌ పేరు సామాజిక మాధ్యమాల్లో మార్మోగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్‌ జిల్లా నర్సంపేట పట్టణంలో ముప్పై సంవత్సరాల క్రితం ఉప్పలయ్య తన ఇంట్లోనే (ఉప్పలయ్య హోటల్‌) మెస్‌ను ప్రారంభించారు. తక్కువ ధరకే ఇంటి భోజనాన్ని అందించడంతో భోజన ప్రియులు విపరీతంగా వచ్చేవారు. కొంతకాలం తరువాత ఉప్పలయ్య అనారోగ్యంతో చనిపోయారు. ఆ తర్వాత హోటల్‌ను తన కుమారుడు శ్రీనివాస్‌ కుటుంబ సభ్యులు నడిపిస్తూ వస్తున్నారు. కుటుంబ సభ్యులు మొత్తం హోటల్‌ నిర్వహణ చూసుకుంటున్నారు. రుచిలో ఏ మాత్రం తేడా రాకుండా తన తండ్రి ఏ విధంగా లాభాపేక్ష లేకుండా నడిపించాడో కుమారుడు శ్రీనివాస్‌ కూడా అలాగే నడిపిస్తున్నాడు. ఈ హోటల్‌కు రోజూ సుమారు 200మందికిపైగా వచ్చి భోజనం చేస్తున్నారంటే రుచి ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు.

జాతీయ గుర్తింపు ఎలా వచ్చిందంటే..

ఈ హోటల్‌లో వెజ్‌, నాన్‌వెజ్‌ తక్కువ ధరలో అందిస్తున్నారు. వినియోగదారుడి ధరకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలుసుకున్న భారత ప్రభుత్వం(మినిస్ట్రీ ఆఫ్‌ స్టాటిస్టిక్స్‌ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్‌) నుంచి రీజనల్‌ హెడ్‌ ఆఫీస్‌ హైదరాబాద్‌ సభ్యులు రెండు నెలల కిందట ఈ హోటల్‌కు వచ్చి భోజనం చేసి బాగుందని చెప్పి వెళ్లిపోయారు. ఈ నెల 12(సోమవారం)న మరోసారి హోటల్‌కు వచ్చి మీ హోటల్‌కు అవార్డు వచ్చిందని చెప్పి శ్రీనివాస్‌కు సర్టిఫికెట్‌ అందజేశారు. ఇదే నాణ్యతను కొనసాగిస్తూ భోజన ప్రియులకు నాణ్యమైన, రుచికర భోజనాన్ని అందించాలని అభినందించారు.

మంచి పేరు కోసమే..



హోటల్‌ పెట్టినప్పటినుంచి మా ఇంట్లోనే భోజనాలు ఏర్పాటు చేసేవాళ్లం. నాణ్యతతోపాటు తక్కువ ధరలకు భోజనం అందిస్తూ వచ్చాం. హోటల్‌కు వచ్చే వాళ్లకు మంచి రుచితో కూడిన భోజనాలు అందించాలని మా నాన్న ఉప్పలయ్య చెప్పేవారు. ఆయన అదే విధంగా చాలా సంవత్సరాలు నడిపించారు. నాన్న చూపిన బాటలోనే హోటల్‌ను నడిపిస్తున్నాం. దీని ద్వారానే జాతీయ స్థాయి అవార్డు లభించింది..పెద్ద పెద్ద హోటళ్లకు దక్కని అవార్డు మా హోటల్‌కు లభించడం సంతోషకరంగా ఉంది.

- జల్ల శ్రీనివాస్‌, ఉప్పలయ్య హోటల్‌ నిర్వాహకుడు, నర్సంపేట

తన వద్దకు అమ్మమ్మ రావడం లేదని..

- మనస్తాపంతో యువతి ఆత్మహత్య
- భీమదేవరపల్లిలో ఘటన



నిఖిత మృతదేహం

ఎల్కతుర్తి: తన వద్దకు అమ్మమ్మ రావడం లేదని మనస్తాపం చెందిన ఓ యువతి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన గురువారం భీమదేవరపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై సాయిబాబు కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మారుపాటి నిఖిత(22) కేయూలో పీజీ చదువుతుంది. నిఖితకు అమ్మమ్మ అంటే చాలా ఇష్టం. ఈ క్రమంలో కరీంనగర్‌ జిల్లా హుజూరాబాద్‌ మండలం సిర్సపల్లికి చెందిన నిఖిత అమ్మమ్మ కొంతకాలంగా నిఖిత ఇంటికి రావడం లేదు. ఈ ఘటనపై అమ్మమ్మ ఇంటికి ఎందుకు రావడం లేదని కుటుంబీకులను అడుగుతూ బాధపడుతుండేది. ఈ క్రమంలో ఈనెల 14న పరీక్ష రాసేందుకు వెళ్లిన నిఖిత. సాయంత్రం ఇంటికి చేరుకుంది. రాత్రి తండ్రి మహేందర్‌రెడ్డి, తల్లి సుమతి, అక్క ప్రియదర్శినితో కలిసి భోజనం చేసిన అనంతరం నిద్రించడానికి తన రూమ్‌లోకి వెళ్లింది. తెల్లారినా నిఖిత నిద్ర నుంచి లేవక పోవడంతో తండ్రి ఫోన్‌ చేయగా లిఫ్ట్‌ చేయలేదు. దీంతో రూమ్‌కు వెళ్లి తలుపు కొట్టగా ఎంతకూ తీయలేదు. మహేందర్‌ రెడ్డి తన స్నేహితుడితో కలిసి బలవంతంగా తలుపు తీయగా నిఖిత ఉరేసుకుని కనిపించింది. ఈ ఘటనపై మహేందర్‌రెడ్డి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌ కుమార్‌.. మహేందర్‌రెడ్డి ఇంటికి చేరుకుని కుటుంబీకులను ఓదార్చారు.

కుటుంబ కలహాలతో యువకుడు..

చిల్పూరు: కుటుంబ కలహాలతో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కలకోళ వెంకటేశ్‌(36) హైదరాబాద్‌లోని ఇంట్లో గురువారం తెల్లవారు జామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకటేశ్‌ మృతితో కుటుంబంతోపాటు కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య జ్యోతి, ముగ్గురు కుమారులు ఉన్నారు.